విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 19, నవంబరు 2024 8 పేజీలు

సీఎం బాబుకు ఎమ్మెల్యే బొజ్జల ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు సోమవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతితో ఆయన అంత్యక్రియల నిమిత్తం ఆదివారం చంద్రగిరి నియోజకవర్గంలోని స్వగ్రామం నారావారిపల్లికి వచ్చారు. ఆదివారం అంత్యక్రియల అనంతరం సోమవారం జరిగిన మిగిలిన కార్యక్రమాలను పూర్తి చేసుకుని విజయవాడకు రేణిగుంట ఎయిర్ పోర్టు నుంచి పయానమయ్యారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో సుధీర్ రెడ్డి వారి ఇద్దరిని కలిసి వీడ్కోలు పలికారు.

గ్రామీణ పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలి

- ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రుణం ఇవ్వాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రకారం గ్రామీణ పేదలకు మూడు సెంట్లు పట్టణ పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఓటేరు గ్రామపంచాయతీ సచివాలయం మరియు వేదాంతపురం గ్రామ సచివాలయం వద్ద ఒకటిన్నర సెంటు పట్టా పేదలతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఓటేరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల పట్టాల మంజూరులో అన్యాయం జరిగిందని నివాసయోగ్యానికి అనుకూలంగా లేని ఇంటి స్థలాలు మంజూరు చేశారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి పేదవారికి మూడు సెంట్లు ఇస్తానని అదేవిధంగా ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం రుణం మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గరుస్తున్నా ఇప్పటివరకు ఇంటి స్థలాల పైన ఏమాత్రం స్పందించడం లేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొంటున్నారని అధిక ధరలు తగ్గించకపోగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల పైన భారం మోపడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. వేదాంతపురం గ్రామపంచాయతీ సచివాలయం ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక సిమెంటు కమ్మి గుల్ల ఇటుక ఇతర వస్తువులన్నింటిని కూడా తక్కువ ధరలకే అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలైన రోడ్లు త్రాగునీరు డ్రైనేజీ పారుదల లాంటి మౌలిక సమస్యలు కూడా పరిష్కారం కాకలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉపముఖ్యమంత్రి గ్రామీణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలని అభివృద్ధి చేస్తానని ప్రగల్బాల్ పలుకుతున్నారని కానీ గ్రామాల్లో ఉన్న ఏ సమస్యను పరిష్కరించడం లేదని తక్షణమే గ్రామ ప్రాంతాల్లో రోడ్లు త్రాగునీరు డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కూడా హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న భూములను పరిశ్రమల పేరుతో కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడానికి

2లో

కనకదాసుకు ఘన నివాళి

విశాలాంధ్ర-తిరుపతి: కనకదాసు జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులుతో కలిసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కనకదాసు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... కనకదాసు భారతీయ తత్వవేత, గొప్ప భక్తుడు, సంగీతకారుడు అని అన్నారు. కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడని అని తెలిపారు. అంధ్రప్రదేశ్‌లో అన్నమయ్య సంగీతం లాగే, కర్ణాటకలో కనకదాసు సంగీతం కూడా బాగా ప్రాచుర్యం పొందినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెల్లె శెట్టి కుమార్, నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు హరినాథ్, జిల్లా యువత ప్రెసిడెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు

- ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చును
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి 25 ఫిర్యాదులు

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి అడ్మిన్ వెంకట్రావు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల

2లో

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులుతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త మెయిన్‌లో

ముగిసిన 54వ టీటీడీ పాలకమండలి మొదటి సమావేశం

- 2 లేదా 3 గంటల్లోనే దర్శనమయ్యేలా ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు
- టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు చర్యలు
- శ్రీవాణి ట్రస్టు పేరును మార్చేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలన
- టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు

ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు

(మొదటి పేజీ తరువాయి) నుండి 25 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని అడిషనల్ ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు.

ఇంటి స్థలం మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) చూపెడుతున్న శ్రద్ధ పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని లోకేష్ గాని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే పై సమస్యలన్నిటిని పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఓటేరు గ్రామపంచాయతీ సచివాలయం కార్యదర్శి వేదాంతపురం గ్రామ సచివాలయ కార్యదర్శి లకు వినతి పత్రాలు, లబ్ధిదారుల అర్జీలను సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.నదియా ఓటేరు శాఖ కార్యదర్శి కే.పద్మనాభరెడ్డి పి.కృష్ణ విజయ అలివేలు, మార్స్ నగర్ ఇన్చార్జి ఆర్ బలరాం నాగేశ్వరరావు ఈశ్వరయ్య, అవనాక్షి, జనార్ధన్, విక్రమ్ 2 గ్రామ కాలనీవాసులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరణ

విశాలాంధ్ర-పాకాల: ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంటిలోకి చొరబడి ఆమె మెడలోని బంగారు చైన్ అపహరించుకొని వెళ్లిన సంఘటన పాకాల మండలంలో జరిగింది. సోమవారం మధ్యాహ్నం స్థానిక పట్టణంలోని భారతం మిట్ట 6 వ క్రాస్ లో నివాసం ఉంటున్న కాంతమ్మ (80) అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉండగా గుర్తు తెలియని మహిళ ముఖానికి ముసుగు వేసుకుని ఇంటిలోకి చొరబడి ముఖం పైన స్ప్రే కొట్టి మెడలోని 22 గ్రాముల బంగారు గొలుసు లాక్కుని పరారయింది. ఈ సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పట్టపగలే దొంగలు బరితెగించి ఇంటిలోకి వెళ్లి బంగారు గొలుసు లాక్కుని వెళ్లడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఆరోగ్యమే మహాభాగ్యముగా ఎంచుకొని బాలల సురక్ష ఆరోగ్య రక్షగా పాటించాలని మొదట మండల విద్యాశాఖ అధికారి కే.రవీంద్రనాథ్ విద్యార్థులకు తెలిపారు. మండలంలోని కనమనంబేడు గ్రామంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొదటి మండల విద్యాశాఖ అధికారి కె.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యక్తిగత శుభ్రతను అలవర్చు కోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి దివాకర్ మాట్లాడుతూ రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ మరియు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినదన్నారు. విద్యార్థులకు రక్త పరీక్షల ద్వారా వ్యాధులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక అధికారి డివెన్ వెంకటేశులు పాఠశాల సిబ్బంది. ప్రిన్సిపల్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి

విశాలాంధ్ర-రేణిగుంట: గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా నాయకులు తులసి రాజన్ డిమాండ్ చేశారు. సోమవారం రేణిగుంట మండలం వెంకటాపురం సచివాలయంలో స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రేణిగుంట మండలం వెంకటాపురం సచివాలయంలో స్థానిక అల్లి మిట్టలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తులసి రాజన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం గ్రామీణ పేదలకు మూడు సెంట్లు భూమి, పట్టణ పేదలకు రెండు సెంట్లు భూమి మంజూరు చేయడంతో పాటు గృహ నిర్మాణాలకు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అల్లిమిట్ట శాఖ కార్యదర్శి ఖాదరవల్లి ,సంజాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు, రహంతుల్లా, ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు తిరుగు పయనం

విశాలాంధ్ర-చంద్రగిరి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు, నియోజకవర్గ ప్రజలతో కలిసి అంతిమ వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. తమ్ముడు అంత్యక్రియలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆదివారం అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులు ఈరోజు ఇంటి వద్ద జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కర్మ క్రియలకు సంబంధించిన ఏర్పాట్లను తిరుపతి జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులతో కలిసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. ఈనెల 28వ తేదీ గురువారం కర్మ క్రియలకు ఏర్పాటు చేసినట్లు సమాచారం. కార్యక్రమాలు ముగించుకుని సోమవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మరియు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ అండ్ ఆర్టిజి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో కలిసి తిరుగు పయనమయ్యారు. రేణిగుంట విమానాశ్రయంలో పలువురు ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వీడ్కోలు పలికారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర దేవదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డిని వారి ఛాంబర్ నందు కలసి నియోజకవర్గం పరిధిలోని దేవాలయాలలో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం లను అందించాలని అలాగే నిరుపయోగంగా ఉన్న పలు దేవాలయాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పార్లమెంట్ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, వెంకన్న పాలెం పంచాయతీ సర్పంచ్ కోకొల్లు మధు యాదవ్, గూడూరు మండలం ప్రధాన కార్యదర్శి ముమ్మడి అమరేంద్ర, మండల బీసీ ప్రధాన కార్యదర్శి మారుబోయిన దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సూళ్లూరుపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వారి వారి ప్రాంతాలలో ఉన్న సమస్యలను మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య దృష్టికి అర్జీల రూపంలో తీసుకురావడం జరిగింది. ఇక్కడ ప్రధానముగా రోడ్లు, పారిశుధ్య లోపం, వీధి లైట్లు, వంటి సమస్యలతో పాటు మురికి కాలువలు, త్రాగునీటి సమస్యలు ప్రధానముగా రావడం జరిగింది. ఈ సందర్భముగా మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన సమస్యల్లో ఆర్థిక పరంగా ముడి పడిన సమస్యలను ఎస్టిమేషన్ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, నిధులతో పని లేని సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

షార్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: 14వ తేదీ నుండి 20 తేది వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీహరికోటలోని బీపీ హాల్ నందు ఈ వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. తిరుపతి ఐఐటి డిప్యూటీ లైబ్రేరియన్ ప్రశాంత్ కుమార్ బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. మానవ జీవితంలో లైబ్రరీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. పుస్తకం మనిషికి ఒక మంచి మిత్రుడు అని కొనియాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియే డైరెక్టర్ సయ్యద్ హమీద్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-కార్వేటినగరం: పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిల వసూళ్లో నిర్లక్ష్యం వద్దని అసిస్టెంట్ అకౌంట్ అధికారి నరిసింహబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఈఈర్వో కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయనమాట్లాడుతూ జిల్లా బైర్రేషన్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్వేటినగరం డివిజన్లో ఉన్న విద్యుత్ బకాయిల వసూళ్లలో జిల్లాకు ఆదర్శంగా తీసుకు రావాలని సూచించారు. పెండింగ్ బిల్లుల వసూళ్లపై విద్యుత్ సిబ్బంది ఎలాంటి ఆలసత్వం చేయకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అదే విదంగా ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన బిల్లులపై ప్రత్యేక దృష్టి సారించి బిల్లులు చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ చంద్రబాబు, ఏఈ రామూర్తి, లైన్ ఇన్స్పెక్టర్ దాము, పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

22వ తేదీన వేలం పాట

విశాలాంధ్ర-గూడూరు: ఎన్డీయే కూటమి గత ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను ఎత్తివేసి, ప్రైవేట్ దుకాణాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని సామగ్రిని ఈనెల 22 ఉదయం పది గంటలకు ఓజిలి లోని డిపో వద్ద వేలం వేస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీజర్లు, ఇన్వర్టర్లు, క్యాష్ చెస్ట్, స్కానర్లు, క్యాష్ కౌంటింగ్ మెషీన్స్ లు వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వాళ్ళు 5 వేల రూపాయలు ధరావత్తును చెల్లించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన జి.ఎస్.టిని కూడా చెల్లించాలని పేర్కొన్నారు.

స్కిల్ హాబ్‌లో నిరుద్యోగులు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-పుత్తూరు: నిరుద్యోగులు స్కిల్ హాబ్ లో పేర్లు నమోదు చేసుకుని చక్కని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ హాబ్ ను ప్రతీ నియోజకవర్గంలో ఏర్పాటు చేశారన్నారు. అందులో భాగంగా పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడారాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డొమెస్టిక్ ఐ టి హెల్ప్ డెస్క్ లో ఎస్ ఎస్ సి నుంచి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకుంటే శిక్షణ ఇవ్వడంతోపాటు సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నగరి నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు రసూల్ వద్ద 630095 4441 చరవాణి ద్వారాకానీ లేదా కళాశాలలోని స్కిల్ హాబ్ కార్యాలయంలో నేరుగా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-పుత్తూరు: గ్రంథాలయ వారోత్సవాల్లో నాల్గవ రోజు సోమవారం విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్,వక్తృత్వ పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారిణి కె.మీనా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున అనగా ఈ నెల 20వ తేది బహుమతులు అందిస్తామ న్నారు. ఈ పోటీలను పుత్తూరు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పుత్తూరు మెయిన్, కాపు వీధి, పిఎస్ నగర్, ఎస్ఆర్ చెరువు ఎంపీ యుపి పాఠశాలల్లో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి మీనా కుమారి, సిబ్బంది సుజాత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి పూజా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుమల శ్రీవారికి 7లక్షల విలువైన పూజా సామాగ్రి వితరణ చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం కనసానివారిపల్లెకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త యం.జి రెడ్డి తిరుమల వెంకటేశ్వరస్వామికి 7లక్షల రూపాయల విలువైన 6.7 కిలోల వెండి పూజా సామాగ్రిని సోమవారం ఆలయంలోని శ్రీవారి హుండీలో వేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు యంజి రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనం అనంతరం యం.జి రెడ్డి మాట్లాడుతూ శ్రీవారికి పూజా సామాగ్రిని అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

పోలీసులపై ప్రివిలేజ్ మోషన్: తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర-తిరుపతి: ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే, కనీసం తీసుకోడానికి కూడా పోలీసులు ఆసక్తి చూపలేదని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జుగుప్సాకర పోస్టుల్ని సోషల్ మీడియాలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి నేతృత్వంలో ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం తిరుపతి ఎంపీ మీడియాతో మాట్లాడుతూ మహేశ్ అనే వ్యక్తి ద్వారా తమ నాయకులపై అసభ్య పోస్టుల గురించి తెలుసుకున్నామన్నారు. ఆ పోస్టులు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఫిర్యాదు చేయడానికి పోలీసుస్టేషన్‌కు వస్తే, దాదాపు 40 నిమిషాల సమయం అసలు పట్టించుకోలేద న్నారు. ఫిర్యాదుపై రిసిప్ట్ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థని శాంతిభద్రతల్ని కాపాడ్డానికి కాకుండా, ప్రత్యర్థుల్ని వేధించ డానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రొటోకాల్‌ని పాటించని పోలీసులపై ప్రివిలేజ్‌మోషన్ మూవ్ చేయాల్సి వుంటుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం కక్ష పూరితం గా వ్యవహరిస్తోందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహ రించాలని ఆయన హితవు పలికారు. లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుందని పోలీసుల్ని హెచ్చరించారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణం శ్రీమాతంగీశ్వర స్వామి ఆలయ మార్గంలో నూతన సిమెంట్ రోడ్ నిర్మాణానికి స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి భూమిపూజ చేశారు. సోమవారం గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారి ఇబ్రహీంఖాన్ పర్యవేక్షణలో మాతంగీశ్వర స్వామి ఆలయం వద్ద సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మాతంగీశ్వర స్వామి ఆలయానికి భక్తులు వెళ్లి దర్శనం చేసుకోవాలంటే సరైన రోడ్డు వసతి లేదన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడంతో జడ్పీ నిధులు 10 లక్షల రూపాయలు మంజూరైనట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్ష, స్థానికులు కృష్ణ, బాలరాజు, గోవిందస్వామి, హిమయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నివాసానికి యోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం కంబాకం సచివాలయం వద్ద సిపిఐ పార్టీ ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ధర్నా వ్యక్తిగత అర్జీలు సమర్పణ కార్యక్రమం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని పక్కా గృహాలు కట్టించాలని పక్కా గృహాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని నివాసానికి యోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రోడ్లు డ్రైనేజీ కాలవలు కరెంటు తదితర ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. కంబాకం పంచాయతీలోని రాంరెడ్డి పాలెం గిరిజన కాలనీలో ఉన్న గిరిజనులకు నివేశ స్థలాలకు ఆధార్ కార్డులు ఓటర్ కార్డులు రేషన్ కార్డులు లేవని ప్రభుత్వాలు మారుతున్న ఈ గిరిజనులు భర్తకు ఏమాత్రం మార్పు లేదని ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు వీరికి అందడం లేదని కంబాకం శశివాలయం అధికారులు వెంటనే ఈ గిరిజన కాలనీని సందర్శించి సర్వే నిర్వహించి గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముని చంద్ర నాపా కృష్ణమూర్తి కృష్ణమూర్తి గిరిజన సంఘం నాయకులు నాగరాజు రమేష్ తుపాకుల రాజమ్మ గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్న పాండురు మరియు పెద్ద పాండురు గ్రామ సచివాలయాల వద్ద జరిగిన ధర్నా వ్యక్తిగతర్జీలు సమర్పణ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మురళి నాగార్జున రైతు సంఘం నాయకులు ధనుంజయులు పాల్గొని ప్రసంగించారు ఆయా గ్రామాల్లో ఇళ్ల స్థలాలు స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొడ్డి సిద్దులయ్య బుర్ర చంద్రశేఖర్ సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్ పి.బాల గురునాథం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికే సబ్సిడీ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికే ప్రభుత్వం సబ్సిడీ ధరలపై విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు సత్యవేడు టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి చెప్పా రు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏవో మురళి ఆధ్వర్యంలో సబ్సిడీ ధరలపై వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుందర్ రామిరెడ్డి, మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం,బెల్లు రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా వ్యవసాయ పెట్టుబడి కింద రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు సొమ్ము ఇచ్చే కార్యక్రమం కూడా త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ మండలానికి 1694 రకం వేరుశనగ 360 క్వింటాళ్లు, కే6 వేరుశనగ విత్తనాలు 140 క్వింటాళ్లు అందుబాటులో ఉందన్నారు. ఈ నేపథ్యంలో రెండు రకాల వేరుశనగ విత్తనాలు కోసం ఒక్కో రకానికి సబ్సిడీ పోను 30 కేజీల బస్తాకు రైతులు 1728 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి పలువురు రైతులకు సబ్సిడీ ధరలపై వేరుశనగ విత్తనాలను, ఉద్దులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాలయ్య, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, శశిమోహన్ నాయుడు, మురళి (కోళ్ల చిన్న), ధనశేఖర్, షణ్ముగం, గణేష్, ఆనంద్, అరుల్ నాదన్, కాశీ ప్రతాప్ రెడ్డి, గ్రామీణ వ్యవసాయ అసిస్టెంట్లు మదన్మోహన్, రుద్రయ్య, స్వర్ణ, మురళి, పురుషోత్తం పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గరుడ ఆగ్రో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్‌గా గేరిటి

విశాలాంధ్ర-వెంకటగిరి: స్థానిక వెంకటగిరి పట్టణంలోని బొప్పపురంలో నిర్వహించిన వెంకటగిరి గరుడ ఆగ్రో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్‌గా గేరిటి చెంచయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతు సంక్షేమం, సమస్యల పరిష్కారాలపై వివిధ అంశాలు చర్చించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్బీఐ సంస్థ చైర్మన్ ఎస్కే రహీం మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ పథకాల ద్వారా ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఆయన ప్రస్తావించిన పలు సూచనలు రైతులకు ఆచరణయోగ్యమైన మార్గాలను అందించాయి. సభకు అధ్యక్షత వహించిన మారేళ్ల వెంకటాద్రి, మూడో వార్డ్ మాజీ కౌన్సిలర్ ప్రహ్లాద రావు, డైరెక్టర్ అనిల్, ప్రమోటర్ అవినాష్, కవిత, మంజుల, చెంచుబాబు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు. రైతుల చైతన్యానికి గరుడ ఆగ్రో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ కీలక పాత్ర పోషించగలదని వారు పేర్కొన్నారు.చైర్మన్ గేరిటి చెంచయ్య మాట్లాడుతూ "రైతుల సమస్యలు పరిష్కరించి, వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడమే మా ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మెట్ల పూజ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూరల్ పరిధిలోని శారదానగర్లో ఏర్పాటై ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో శ్రీ అయ్యప్ప స్వామి మెట్ల పూజ కార్యక్రమం శ్రీకాంత్ రెడ్డి, సుధేష్ణమ్మ దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భజనలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: కలియుగ వెంకటేశ్వర స్వామికి గొప్ప భక్తుడు, ఆధునిక కవి, సంగీత కారుడైన భక్త కనకదాసు 537 జయంతి వేడుకలను సోమవారం తిరుమల తిరుపతి కురుబ సంఘం ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు. స్థానిక ఖాదీ కాలనీ, అన్నమయ్య మార్గం నుంచి లీలామహల్ సర్కిల్, ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్, శిల్పారామం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి కురుబ సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప పోరాట యుద్ధ వీరుడు అని గుర్తు చేశారు. కులం కోసం, జాతి కోసం, ప్రజలను చైతన్య పరిచారు. కర్నాటకలో ఓ గొప్ప తత్వవేత్తగా ఎదిగి కన్నడ భాషలో అనేక పుస్తకాలను కన్నడ, తెలుగు భాషల్లో రచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప, నగర అధ్యక్షులు హరినాథ్, రుయా మల్లీ, నాగ సుబ్బయ్య, శంకరయ్య, ఆదినారాయణ, రఘురాం, తిరుమల రాజు, నరసింహులు, పోతయ్య, కురుబ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్



విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామానారాయణ రెడ్డి ని వారి ఛాంబర్ నందు కలిసి నియోజకవర్గం పరిధిలోని దేవాలయాలలో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం లను అందించాలని అలాగే నిరుపయోగంగా ఉన్న పలు దేవాలయాల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, పార్లమెంట్ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, వెంకన్న పాలెం పంచాయతీ సర్పంచ్ కోకొల్లు మధు యాదవ్, గూడూరు మండలం ప్రధాన కార్యదర్శి ముమ్మిడి అమరేంద్ర, మండల బీసీ ప్రధాన కార్యదర్శి మారుబోయిన దామోదర్ పాల్గొన్నారు

జీడి నెల్లూరు అభివృద్ధికి సహకరించాలి

: ఎమ్మెల్యే డా.థామస్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడి నెల్లూరు అభివృద్ధికి సహకరించాలని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వి.ఎం థామస్ కోరారు. సోమవారం అసెంబ్లీ లో జీడి నెల్లూరులోని ఆరు మండలాల్లోని సమస్యలపై గళం వినిపించారు. ఈ క్రమంలో మెరుగైన వైద్య సదుపాయం కల్పించడంలో భాగంగా అసం పూర్తిగా నిర్మాణంలో ఉన్న భవనాలు పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ప్రకారం నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి అన్ని సౌకర్యాలు ఉండేలా నిర్మాణం చేపట్టాలని అన్నారు.ప్రధానంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రజానీకానికి మెరుగైన వైద్యం కోసం వెల్లాలంటే 70 కిలోమీటర్లు ఉన్న చిత్తూరు, వేలూరు సిఎంసి కి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రధానంగా నియోజకవర్గం లో బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు.రవాణా సౌకర్యం సులభతరం చెయ్యాలని కోరారు.ఎమ్మెల్యే థామస్ ప్రజానీకానికి తక్షణం కావలసిన అభివృద్ధి పనులు పై ప్రభుత్వం కు విన్నవించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు : నగరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు మైనారిటీల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణం గేట్ మసీదు వద్ద ముస్లిం సోదరులు తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్చందంగా తరలి వచ్చి సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గేట్ మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్ నగరి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు యే.రఫీ అహమ్మద్,చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. షబ్బర్ ,నగరి నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.హమీద్ భాషా,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,నగరి నియోజకవర్గం మైనారిటీ అధికార ప్రతినిధి. చాను, యూనస్, రసూల్, సుల్తానా, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ గుడిపై హరికి హక్కులు

కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దౌర్జన్యం

న్యాయం చేయాలని ఆలయ పరివార సభ్యుల విన్నపం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని రౌతుసూరమాల గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి సంబంధించి కె.హరిబాబుకు ఎటువంటి హక్కులు లేవని పరివార సభ్యులు తెలిపారు. ఆ మేరకు న్యాయస్థానం కూడా తీర్పు చెప్పినట్లు సోమవారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. అయితే హరిబాబు ఆలయంపై సర్వహక్కులు తనకే ఉన్నాయంటూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. 2020లో చిన్నపాకలోనున్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి దత్తాత్రేయ స్వామి చిత్రపటం స్థానంలో విగ్రహ ప్రతిష్ఠ చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆలయంలో పూజల నిమిత్తం బ్రాహ్మణ పూజారిని నియమించినట్లు చెప్పారు. కొంత కాలానికి పూజారి జీతభత్యాలు చెల్లించలేని పరిస్థితుల్లో పరివార సభ్యులే నిత్యపూజలు చేస్తూ వచ్చినట్లు తెలిపారు. తర్వాత హరిబాబు ఆలయంలో పూజలు చేస్తూ వచ్చినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆలయానికి దాతలు ఇచ్చిన స్థలం మొత్తం 8.96 ఎకరాల ఉండగా అందులో మందిర నిర్మాణం విస్తరించడానికి అధికారులను కోరినట్లు తెలిపారు. అయితే ఏపీఐఐసీ వారు అంత స్థలమును మందిర నిర్మాణానికి కేటాయించడం కుదరదని, కేవలం 27 సెంట్లు మాత్రమే కేటాయిస్తామని చెప్పినట్లు వివరించారు. ఏపీఐఐసీ వారికి 8.46 ఎకరాలు ఇవ్వగా వచ్చే సొమ్మును ఆలయ అభివృద్ధికి వినియోగించాలని స్థలదాతలతో కలిసి పరివార సభ్యులు నిర్ణయానికి వచ్చామన్నారు. అయితే ఆ నిర్ణయాన్ని హరిబాబు వ్యతిరేకించి మమ్మల్ని స్వామి ద్రోహులుగా చిత్రీకరించి అసత్య ప్రచారాలు చేశారని తెలిపారు. అంతేగాక స్థల యాజమానులు, ఆలయ కమిటీ సభ్యుల అనుమతి లేకుండా మందిర నిర్మాణానికి 50 సెంట్లు స్థలం కేటాయించమని ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారుల మీద కోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆలయంలో బ్రాహ్మణ పూజారి నియామకానికి అనుమతిస్తూ మందిర నిర్మాణానికి 50 సెంట్ల భూమిని కేటాయిస్తూ తీర్పు వెలువరించినట్లు చెప్పారు. అలాగే హరిబాబుకు ఎటువంటి హక్కులు లేవని తనని వేరే గుడి చూసుకోమని తీర్పులో వివరించడం జరిగిందన్నారు. అయితే హరిబాబుకు వాస్తవాలను పక్కదారి పట్టిస్తూ కోర్టు తీర్పు తనకు అనుకూలంగా వచ్చినట్లుగా కొన్నపత్రికలకు అవాస్తవ వివరాలు అందించి ప్రచారం చేసుకోవడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే హరిబాబు బెదిరింపులు, దౌర్జన్యాల నుంచి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ పరివార సభ్యులు నాగమణి ప్రసన్న, చంద్రయ్య, బాలచంద్ర, పుష్పలత, వేణు, శ్రీదేవి పాల్గొన్నారు.

ఆధునిక కవి, తత్వవేత్త కనక దాసు: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: కనకదాసు కర్ణాటకలో ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త అని కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు, ఉపభోగాల వలన బాగా ప్రాచుర్యం పొందారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కనక దాసు జయంతిలో భాగంగా జిల్లా సచివాలయంలోని పాత గ్రీవెన్స్ హాల్ నందు భక్త కనకదాస చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనకదాసు కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా, బాద గ్రామంలో బీర్ గౌడ, బాచమ్మ దంపతులకు 1509 సం.లో జన్మించారన్నారు. కనకదాసు బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశారని, చిన్న వయస్సులోనే నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరంగిణి అనే కవిత్వాలను రచించారన్నారు. కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యారన్నారు. తన సైనిక వృత్తిని విడిచిపెట్టి, తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కనకదాసుకు ఉడిపితో ఒక ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,డిఆర్ఓ కె. మోహన్ కుమార్, డిఈఓ వరలక్ష్మీ,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీ భాషా, సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మి, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి పద్మజ,డిపిఓ పార్వతి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధూప దీప నైవేద్యాలకు దూరమవుతున్న శివాలయం

శిథిలమైన ఆలయాన్ని పునర్ నిర్మించండి

ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను అర్థిస్తున్న నెల్లిపూడి యువత

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీలో స్వర్ణముఖి నదీతీరాన వెలసివున్న జల సిద్ధేశ్వర స్వామి ఆలయం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది.ఎప్పుడో పూర్వకాలంలో నిర్మించిన గుడి కావడంతో గుడి పూర్తిగా లోతట్టు గా మారిపోయి వర్షం వస్తే గర్భ గుడి నీటితో నిండిపోతుందని శివలింగం పూర్తిగా మునిగిపో తుందని జల సిద్దేశ్వర స్వామి ఆలయం కింద దాదాపు 14 ఎకరాల సాగు భూమి మరియు సుమారు 15 లక్షల మూలధనం ఉన్నప్పటికీ శివాలయం కి వెళ్ళే మార్గం కూడా సరిగా లేక వర్షం వస్తే పూర్తి స్థాయిలో రోడ్డు బురదమయంగా మారి భక్తులు ఇబ్బంది పడుతున్నారు ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో నెల్లిపూడి గ్రామ ప్రజలు ధూప,దీప ఆరాధనలు నోచుకునేందుకు అక్కడికి వెళ్ళే పరిస్థితి లేదని కనీసం పర్వదినాలలో కూడా కనీసం నైవేద్యం పెట్టుకునే పరిస్థితుల్లో కూడా లేమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు నెల్లిపూడి పంచాయతీలోని శివాలయం పరిస్థితిని పరిశీలన చేయాలని గూడూరు శాసనసభ్యు పాశం సునీల్ కుమార్ తమ గ్రామంలో శిధిలవస్థకు చేరుకున్న శివాలయంపై దృష్టి సారించి గ్రామస్తులు పూజలు చేసుకునేందుకు ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. ఆలయ సమస్యలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొనివెళ్లి ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని పత్రికా ముఖంగా పాశం సునీల్ కుమార్‌ని నెల్లిపూడి యువత గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి యువత సూరిశెట్టి విజయ్,అలిమిలి వినోద్,సిరాజ్,గండవరం సునీల్ రెడ్డి,అట్ల కస్తూరయ్య,పల్లాపల్లి సురేష్ పాల్గొన్నారు.

బాలల హక్కులు పరిరక్షించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాలల హక్కులు పరిరక్షించాలని ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి మండల కో-ఆర్డినేటరు ప్రభాకర్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ... ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారం రోజుల పాటు ప్రపంచ వ్యాప్తంగా బాలల హక్కుల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. భారత రాజ్యాంగం బాలలకు ఎలాంటి హక్కులు కల్పించిందో... ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ద్వారా ఎలాంటి హక్కులు ప్రాప్తించాయో వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పాకాల జూనియర్ సివిల్ కోర్టు

జడ్జిగా పూర్ణిమ దేవి

విశాలాంధ్ర-పాకాల : పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా పూర్ణిమ దేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అమెకు న్యాయవాదులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గౌరీ శంకర్ రాజు, మధుసూదన్ రెడ్డి,చిన్న రెడ్డప్ప నాయుడు, గురుస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి,చంద్రమోహన్, ప్రవీణ్ ప్రకాష్, సలీం, రాజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అస్మత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతి పార్లమెంటు మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అస్మత్‌కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి పార్లమెంటు మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అస్మత్ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అస్మత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన జన్మదిన వేడుకలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అస్మత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనార్టీలకు అభివృద్ధి సంక్షేమంతో పాటు పార్టీ విజయానికి కృషి చేసిన వారికి పదవుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయాధికారి స్రవంతి అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయల స్టాల్సను స్రవంతి సందర్శించారు. ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది, అధికారులు కార్యాలయాలకు పనుల పైన వచ్చిన మండల ప్రజలు కూరగాయలను కొనుక్కున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ యొక్క స్టాల్స్‌లో వ్యవసాయదారులు పండించిన వంకాయలు బెండకాయలు, బీరకాయలు, జామ, కాకర, ముల్లంగి, ఆకుకూరలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో ఘనంగా కనకదాస జయంతి

విశాలాంధ్ర-పలమనేరు : దాస శ్రేష్ఠ కనకదాస 537 వ జయంతి వేడుకలు పలమనేరు లో ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కురబసంఘ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. ఆ సంఘ నాయకులు నాగభూషణం కనకదాస పాత్రను గురించి వివరించారు. కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడుకు ఘన సన్మానం రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సుబ్రమణ్యం గౌడ్‌ను ఆ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల నమ్మకాన్ని వమ్ము చేయక బీసీల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ మాజీ మార్కెట్ కమిటీ రామచంద్ర నాయుడు తో పాటు కురబ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడ్, ఈశ్వర్ గౌడ్, విశ్వనాథ్, చంద్రప్ప గౌడ్, సుబ్బు గౌడ్, రామచంద్ర, శేషు, గంటలప్ప గౌడ్ లతో పాటు పట్టణ నాయకులు గిరిబాబు, బ్రహ్మయ్య, నాగరాజు, శ్రీధర్, కిరణ్, అములు, లోకేష్, సుబ్బు,వెంకటరమణ, మురళీ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - వి.కోట: 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు "గ్రంథాలయాల ప్రాముఖ్యత" గురించి వ్యాసరచన, వక్తృత్వ అలాగే రంగుల పోటీలు నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల వి.కోట అలాగే రాగశ్రీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది మొహ్మద్ వహాబ్ పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపే విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేయనున్నారు.

ఆర్ఎంపి సెంటర్లపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంటలో ఆర్ఎంపి సెంటర్లపై సోమవారం మధ్యాహ్నం నుండి డిఎంహెచ్ఓ ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ డాక్టర్లు చే చికిత్స పొందుతున్న వారికి హై డోస్ ఇంజక్షన్లు వేస్తున్న నేపథ్యంలో కిడ్నీలకు సంబంధించి, గుండె జబ్బులు వస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి వీటికి తాళాలు వేసి పూర్తి స్థాయిలో పరిశీలించాక శాశ్వతంగా మూసివేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

నీటి ట్యాంకులను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర-పాల సముద్రం: మండలంలోని అన్ని గ్రామాల్లోని నీటి ట్యాంకులను సోమవారం నాడు ఎంపీడీవో మహేష్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే నీరు శుభ్రంగా ఉండాలన్నారు తర్వాత నీటి ట్యాంకులకు ఎక్కడైనా పగుళ్లు ఏర్పడడం కానీ మరమ్మతులు చేయాల్సిన అవసరం ఏమైనా ఉందా ట్యాంక్ పరిసరాల్లో శుభ్రంగా ఉందా లేదా అని ఆయన పరిశీలించారు అదేవిధంగా పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రమేష్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ శంకర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాయు లింగేశునిపై అదనపు భారం

డిప్యుటేషన్‌పై శానిటరీ ఇన్స్పెక్టర్ ?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి బాధ్యత వహిస్తున్న అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరి సలహాలు, సూచనలు, ఆదేశాలు పాటిస్తున్నారో తెలియడం లేదు కానీ... దేవస్థానంపై అదనపు భారం మోపుతున్నారు. అయితే అందుకు తగినట్లుగా పనితీరు ఉంటుందా అంటే అది కూడా లేదు. శానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఉండిన రఘునాథరెడ్డి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన దేవస్థానం ఈవో కన్నా ఎక్కువ జీతం తీసుకునేవారు. అయితే పనితీరు మాత్రం అంతంత మాత్రమే. ఆయన మృతి చెందిన తర్వాత దేవస్థానం ఉద్యోగులు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఉన్నప్పటికన్నా సిబ్బంది పనితీరు మెరుగుపడింది. అయితే వారం రోజుల క్రితం నెల్లూరు కార్పొరేషన్ నుంచి ఒకరిని డిప్యుటేషన్ పై తీసుకు వచ్చారు. ఆయనకు నెలకు దేవస్థానం సుమారు కూ.1.30 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అంత మొత్తంలో జీతం చెల్లించి పని చేయించుకోవాల్సిన అవసరం ఏమిటో అర్థం కావడం లేదు. రెగ్యులర్ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎక్కడ ఏ విభాగంలో పనిచేస్తున్నారనేది అయోమయమే. తెల్ల యూనిఫామ్ వేసుకుని, మెడలో గుర్తింపు కార్డు వేసుకొని పైలా పచ్చీసుగా తిరుగుతూ కనిపిస్తున్నారు. వారి గురించి పట్టించు కునే అధికారి లేరు. పైగా నెలకు రూ.1.30 లక్షలు జీతం చెల్లించి డిప్యుటేషన్ పై తీసుకురా వాల్సిన అవసరం ఎందుకొచ్చిందో...? ఎవరికి వచ్చిందో..? తెలియడం లేదు. దీనిపై సిబ్బంది నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.

చిత్తూరు నగరపాలక అభివృద్ధికి నిధులు ఇవ్వండి

అసెంబ్లీలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరును పురపాలక స్థాయి నుండి కార్పొరేషన్ స్థాయికి మార్చినా ఆ స్థాయిలో అభివృద్ధి జరగలేదని.ప్రత్యేక నిధులు మంజూరు చేసి చిత్తూరు నగరపాలక సంస్థను రాష్ట్రంలోని పెద్ద కార్పొరేషన్ల దీటుగా అభివృద్ధి చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అసెంబ్లీ వేదికగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ ను కోరారు. సోమవారం జీరో అవర్లో ఎమ్మెల్యే మాట్లాడారు. చిత్తూరు పురపాలకను కార్పొరేషన్‌గా స్థాయి మార్చినా ఆ దిశలో అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో మిగిలిన కార్పొరేషన్ల స్థాయిలో చిత్తూరులో అభివృద్ధి చేయాలని, ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని సభ ఉపాధ్యక్షులు వారి ద్వారా పురపాలక శాఖ మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రపంచ దేశాలు అన్ని చూసి ఎంతో ఆదర్శవంతంగా అమరావతిని రూపకల్పన చేశారని ఇదే స్ఫూర్తితో తన నియోజకవర్గంలోని చిత్తూరు కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడానికి వీలుగా ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అంతకుముందు.సభ ఉపాధ్యక్షులు రఘురామరాజు మాట్లాడుతూ. కడప నుంచి వైయస్ జగన్మోహన్ రాలేదని.కానీ చిత్తూరు నుంచి వచ్చిన జగన్ మోహన్ మాట్లాడతారని చెప్పడంతో సభలో కాసేపు నవ్వులు విరబూసాయి.

నెలబల్లి-రెట్టపల్లి సచివాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-చిల్లకూరు : పేద ప్రజలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్ట ణాలలో 2 సెంట్లు స్థలాలను మరియు గృహనిర్మాణానికి 5 లక్షల రూపాయల నగదు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం నెలబల్లి-రెట్టపల్లి గ్రామ సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చీపినేటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సీతా భాస్కర్, శాఖ కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య, వ్య.కా.సంఘం గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, చిల్లకూరు సిపిఐ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వంతెన మరమ్మత్తులు తక్షణమే చేపట్టండి

కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని కడురూ వద్ద ఉన్న అరుణానది వంతెన మరియు గోవర్ధన పురం సమీపంలోని కాజ్వే భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరు కున్నవే వాహన చోదకులకు మరియు నడిచిపోయే వారికి తీవ్ర అంతరాయం కలుగుతుంది. భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా కార్యదర్శి దిలీప్ రాయల్ కాజు వే మరియు వంతెన మరమ్మత్తులను యుద్ధం ప్రాతిపత్తికైనా మరమ్మత్తులు చేపట్టాలని ఆ మేరకు జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినత పత్రం సోమవారం అందించారు.

ప్రాంగణ ఎంపికల్లో 26 విద్యార్థులు మంది ఎంపిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ప్రభుత్వ మహిళా పిజి అండ్ డిగ్రీ కళాశాల నందు సోమవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 26 విద్యార్థులు మంది ఎంపికయ్యారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్, డిఆర్‌డిఏ, గ్రీనెక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఫోర్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్, అమరరాజా ఫ్యాక్టరీలు ప్రభుత్వ బాలికల కళాశాల నందు అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించాయి. మొత్తం 42 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కాగా, అందులో 26 మంది ఎంపికయ్యారు. 26 మందిలో ప్రభుత్వ మహిళా పిజి అండ్ డిగ్రీ కళాశాల నుంచి 14 మంది విద్యార్థులు ఎంపిక కాగా, మిగతా 12 మంది ఇతర కళాశాలల నుంచి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రిన్సిపాల్ ఇంటర్వ్యూ కాల్ లెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్‌తోపాటు జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. ఉషారాణి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ టీ. మాలతి గాబ్రియెల్, ఏపిఐఎస్‌ఎస్‌డిసి కన్వీనర్ ఏ. సుమతి, ఏ.నరసింహరావు, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎన్‌వివి డిగ్రీ కళాశాల ఏపిఐఎస్‌ఎస్‌డిసి కన్వీనర్ మోహన్, వినయ్ పాల్గొన్నారు.

వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్

మిన్నల్ రవికి ఘన సన్మానం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన శ్రీకాళహస్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మిన్నల్ రవి కి వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్నెరెడ్డి జాగృతి సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ కులం కోసం నిరంతరం సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తి మన మిన్నల్ రవి అన్నారు. ప్రతి ఒక్కరిని ప్రేమతో ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తారని, ఇటువంటి మంచి వ్యక్తికి పదవి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం కార్పొరేషన్ డైరెక్టర్గా ఎన్నుకోబడిన రవి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, వన్నె కుల కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్ రాజన్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వన్నె కుల క్షత్రియుల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని, శాసనసభ్యులు సహకారంతో కళ్యాణ మండపం నిర్మించి పేదవారికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి రెడ్డి, చంద్రారెడ్డి, గజేంద్ర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, చెంచు రెడ్డి, జై కృష్ణారెడ్డి, బాలాజీ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, తదితర వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కేదారి నోములు

విశాలాంధ్ర –చౌడేపల్లి : మండల వ్యాప్తంగా కేదారి నోములను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని శైవాలయాల్లో సోమవారం కార్తీక నోములను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మృత్యుంజయశ్వర స్వామి చిట్టిరెడ్డి పల్లి రాముల వారి ఆలయాలలో ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు ఆనంద స్వాములు కేదారిలో ప్రాముఖ్యతను తెలిపి కథను భక్తులకు వివరించారు. మహిళలు ఆలయంలో దీపారాధన చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

27న మునిసిపాలిటీలో పాత సామాగ్రి వేలం

విశాలాంధ్ర–పుంగనూరు: మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ పనుల్లో ఉపయోగించే వెనుకబడిన సామాగ్రిని ఈనెల 27న మున్సిపల్ కార్యాలయం నందు పది గంటలకు బహిరంగ వేలం వేస్తున్నట్లు కమిషనర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వేలంలో పాల్గొనవలసిన వారు నేరుగా వచ్చి పాత సామాగ్రిని వేలంలో పాడుకోవచ్చునని ఆయన తెలిపారు.

కార్యకర్తల భవిష్యత్తుకు భరోసా

-టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర – నాయుడు పేట: తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తల భవిష్యత్ కు భరోసా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కట్టా.వెంకటరమణారెడ్డి అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు సోమవారం నాయుడుపేట పట్టణంలోని బిఎం ఆర్ నగర్లో ఉన్న కట్టా వెంకట రమణారెడ్డి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

ఘనంగా మెట్లపూజ

విశాలాంధ్ర–చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరు లోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ ఉన్నతపాఠశాలలో సోమవారం అయ్యప్ప స్వామి మెట్లపూజ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ బుసారెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు వారి శ్రీమతి సుధేష్ణమ్మ దంపతులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ భక్తులు భారీగా పూజలలో పాల్గొన్నారు. భజన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అధిక సంఖ్యలో తీర్థప్రసాదాలను స్వీకరించారు.

గోకులం షెడ్ల నిర్మాణ పురోగతిపై కలెక్టరు ఆగ్రహం

విశాలాంధ్ర –చిత్తూరు : పాడి పశువుల సంక్షేమానికి చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి తక్కువగా ఉండడం పై పశు సంవర్ధక శాఖ ఏడీలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీలు ఏపీఓ ల పనితీరుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గోకులం షెడ్ల నిర్మాణ పురోగతి పై పశుసంవర్ధక శాఖ ఏడీలు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీ డి లు, ఏపీఓ లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణం ను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందని,ఈ కార్యక్రమాన్ని సజావుగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు, ఏపీడీలు, ఏపీఓ లు సమన్వయంతో పనిచేసి మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.కొన్ని మండలాలలో మార్కింగ్ చేసి పనులు ప్రారంభించక పోవడం,మరికొన్ని మండలాలలో షెడ్ల నిర్మాణం పూర్తయిన బిల్లులు అప్లోడ్ చేయకపోవడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని పదే పదే చెబుతున్నామని ఆ దిశగా అధికారులు ఎందుకు పనిచేయడం లేదన్నారు. మార్కింగ్ చేసిన చోట పనులను వెంటనే ప్రారంభించాలని నాలుగు స్టేజీ ల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలాపనిచేయాలన్నారు. మండలానికి మంజూరైన గోకులం షెడ్ ల నిర్మాణంలో నిర్మాణాలు చేపట్టనిచోట అవి రద్దుచేసి ఆసక్తి ఉన్న పాడి రైతులకు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణం పై గ్రామసభల ను నిర్వహించి ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అవగాహన తీసుకురావాలని ఈ విషయంలో మండల స్థాయిలో గల పశుసంవర్ధక శాఖ సహాయకులను పూర్తిగా భాగస్వామ్యం చేసి రైతులతో స్వయంగా వెళ్లి మాట్లాడి నిర్మాణాలు జరిగేలా మరింత బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓ లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ,డ్వామా పిడి రవికుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, జిల్లా సిరికల్చర్ అధికారి శోభారాణి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు విశేష స్పందన

విశాలాంధ్ర–సత్యవేడు: సత్యవేడు పట్టణం మూడవ సచివాలయ పరిధికి సంబంధించి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు విశేష స్పందన వచ్చింది. సోమవారం స్విమ్స్ శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరిగింది.ఇందులో భాగంగా దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్,స్విమ్స్ క్యాన్సర్ యూనిట్ పిఆర్ఓ చంద్రమోహన్ పర్యవేక్షణలో జరిగిన ఉచిత క్యాన్సర్స్ స్క్రీనింగ్ పరీక్షలకు పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి రోగులు పాల్గొన్నారు.ఈ క్రమంలో రోగులను సిమ్స్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య భాను, హరిత బృందం ప్రాథమికంగా పరీక్షలు నిర్వహించిన అనంతరం పింకు బస్సు ద్వారా మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ మహిళలకు రొమ్ము క్యాన్సర్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ రవి,గ్రామ సర్పంచ్ బెల్లు రమేష్ తదితరులు ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక స్థాయిలోనే వైద్యం చేసుకోవాలన్నారు.ఇందుకోసం ప్రభుత్వం పింక్ బస్సు ద్వారా రోగుల వద్దకే వైద్య బృందం వచ్చి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం,పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



విశాలాంధ్ర – పుత్తూరు : గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా సోమవారం ఉదయం నారాయణవనం నందు వ్యాస రచన పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సులోచన ఉపాధ్యాయులు టి ,ప్రభాకర్ నాయుడు గ్రంథాలయాధికారి యం జీవన్ ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటిస్థలం ఇవ్వాలి:సిపిఐ

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలి పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చేవరకు పోరు కొనసాగుతుందని సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సచివాలయం ఎదుట సోమవారం ఇంటి స్థలాలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాలలోని నిరుపేద ప్రజలకు 3 సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి ఇస్తామంటు హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోవాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్ చంద్రమ్మ రాజేశ్వరి సుబ్బమ్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా మహాసంప్రోక్షణ

విశాలాంధ్ర–వెదురుకుప్పం : మండల కేంద్రంలో వెలసిన శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో సోమవారం ఉదయం వైభవంగా మహా సంప్రోక్షణ పూజలు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిరిలు వేసి విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు వేద పండితుల చేత వేద పారాయణము గణపతి పూజలు హోమము ఇత్యాధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దైవదర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళవారము బుధవారము ప్రత్యేక పూజలు ఉంటాయని, మూడవ రోజు అయిన బుధవారం 11 గంటలకు అమ్మవారి కళ్యాణం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ ముఖ్య కార్యనిర్వాహకులు ఆంజనేయులు రెడ్డి, కృష్ణారెడ్డి ఉమాపతి రెడ్డి, నరసింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, జయరామ్ జీవన్ బాబు, లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు

సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలుపుదాం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తిని మొదటి స్థానంలో నిలుపుదామని స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఆయన సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో సభ్యత్వ తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టీడీపీ సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వ నమోదు ఎంతో కీలకం అన్నారు. సభ్యత్వ నమోదు వలన పార్టీ క్షేత్ర స్థాయిలో మరింత బలపడుతుందన్నారు. సభ్యత్వ నమోదుతో కలిగే ప్రయోజనాలు గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. ఇదే కాకుండా టీడీపీలో సభ్యత్వం తీసుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రజలకు ఇవి వివరించి టీడీపీలో చేర్చాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

విశాలాంధ్ర- చౌడేపల్లి : మండలంలోని పంచాయతీ కేంద్రం ఓదెలపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆకస్మికంగా మృతి చెందారు. పంచాయతీ కేంద్రం చాలాలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన సి శ్రీనాథరెడ్డి పదవి విరమణ చెందారు ఆదివారం తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనాథ్ రెడ్డి మృతి చెందడంతో రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

బిజెపి బూత్ కమిటీలు నియామకం

విశాలాంధ్ర- పెద్దపంజాణి : మండలంలోని బిజెపి కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి జి ఆర్ ప్రభాకర్ పలమనేరు అసెంబ్లీ కో కన్వీనర్ కామటం ఉమాపతి సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ పెద్దపంజాణి మండలంలో బూత్ కమిటీలు వేయాలని బూతు అధ్యక్షులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మహిళలు సభ్యులుగా ఉండాలని ప్రతి బూతు నందు 11 మంది సభ్యులు ఉండాలని మండల అభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలని తెలియజేశారు. మండలంలో జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులుగా పోటీ చేసి గెలిచే విధంగా కృషి చేయాలన్నారు. బూత్ కమిటీలు త్వరగా వేయాలని కోరారు క్రియాశీల సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటరమణ మాజీ కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ జిల్లా సెల్ కన్వీనర్ పగడాల ప్రభాకర్ ఓబీసీ మోర్చా కోశాధికారి ఊరెడ్డిగారి శ్రీనివాస్ యాదవ్ మాజీజిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి మండల ఎస్సీ కమిటీ అధ్యక్షులు తలారి వెంకటరమణ ఓ వెంకటరమణ కే కుమార్ శాస్త్రి జి వెంకటరమణారెడ్డి ఏ శివయ్య తులసప్ప యాదవ్ కుమార్ ఎం రెడ్డప్ప శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల వద్ద సిపిఐ ధర్నా



విశాలాంధ్ర-వెంకటగిరి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలకై గత ప్రభుత్వం ఇచ్చిన పట్టణంలోని ఒక సెంటు మరియు గ్రామీణ ప్రాంతం 1.5 సెంట్లు సరిపోదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చెప్పిన పట్టణంలలో రెండు సెంట్లు మరియు గ్రామాల్లో మూడు సెంట్లు ఐదు లక్షలతో పక్కా ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ వెంకటగిరి లోని ఒకటవ, తొమ్మిదవ, ఐదవ 14వ 17వ వార్డులోని సచివాలయాలలో ధర్నా మరియు ఇంటి స్థలాలకి అర్జీలు మరియు వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ అయితే కార్మిక సంఘం అధ్యక్షుడు కచేపల్లి అంకయ్య ఢిల్లీ తులసమ్మ, శాఖ సభ్యులు మరియు వెంకటగిరి నియోజకవర్గం ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి జయకృష్ణ సభ్యులు చందు అజయ్ సాయి తిరుమలేష్ సౌరవ్ లోకేష్ గిరి సురేంద్ర సాయి మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

బాల్యానికి "అమ్మ"తనమా..?!

-జిల్లా లో 618 మంది గర్భతులు గుర్తింపు -ఆగని బాల్యవివాహాలు -అంతంతమాత్రంగా అవగాహన -నియంత్రణ చేస్తామన్న ఐసిడిఎస్ పీడీ హైమావతి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: బాల్యానికి అమ్మతనం ఓ శాపం.శారీరక రుగ్మతలకు గురై అనారోగ్యం పాలు.తల్లీ బిడ్డ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు.ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా బాల్యవివాహాలు చాపకింద నీరులా జరిగిపోతున్నాయి.గ్రామీణ ప్రాంతా ల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోనూ నియంత్రణ చెయ్యలేక పోతున్నారని బాల్యవివాహాల లెక్క బుజువుచేస్తోంది. మైనర్లకు కొందరు చట్టం తెలిసే గోప్యంగా పెళ్లిళ్లు చేసినా మరి కొందరు ప్రేమలోపడి లేచిపోయి వివాహాలు చేసుకుంటున్నా కారణాలు ఏమైనా బాల్యంలో అమ్మలు అవుతున్న పరిస్థితులు చాంతాడంత పెరుగుతున్న దుస్థితి పై విశాలాంధ్ర ప్రత్యేక కథనం. మాతా శిశు సంక్షేమ మే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు, హక్కులు కల్పించడమే కాకుండా కొట్లాదిరూపాయిలు వెచ్చించి ఖర్చుచేస్తోంది. బాల్యవివాహాలు నియంత్రించాలని నిబంధనలు వున్నా అక్కడక్కడ జరిగిపోతున్నాయి.కట్టడి చెయ్యాల్సిన అధికారయంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే మైనర్ ల పెళ్లిళ్లు సజావుగా జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో 618 మంది గర్భవతులు, బాలింతలు ఉన్నట్లు అధికారులు చెప్పారు.కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లో వెదురుకుప్పం లో 13 మంది,శ్రీరంగారాజపురం లో 9 మంది,కార్వేటినగరం లో 8 మంది మొత్తం 30 మంది మైనర్ లు గర్భవతులుగా గుర్తించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. బాల్యవివాహాలు జరుపకూడదని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చెయ్యాల్సి వుంది. క్షేత్ర స్థాయిలో బాల్యవివాహాలు గుర్తించి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సివుంది.రక్తహీనత ఏర్పడి ప్రాణాపాయం జరుగొచ్చు. డా సురేఖ.మెడికల్ ఆఫీసర్. పచ్చికాపల్లం. పిహెచ్సి. బాల్య వివాహాలు కారణం గా బాలిక గర్భం దాల్చితే రక్తహీనత ఏర్పడి అనేక రకాల అనారోగ్య సమస్యలు ఏర్పడి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది.నెలలు తక్కువతో పుట్టిన శిశువు కు సమస్యలు తలెత్తుతాయి.నిర్దేశించిన వయస్సు దాటిన తర్వాత పెళ్లి చేసుకొని గర్భం దాల్చినపుడే తల్లిబిడ్డ ఆరోగ్యం గా వుంటారు.అవగాహన కల్పిస్తున్నాం హైమావతి. ఐసిడిఎస్ పీడీ. బాల్యం లోనే గర్భతులు అవుతున్న పరిస్థితులు ఉన్న మాట వాస్తవమే. బాల్యవివాహాలు నియంత్రణ కోసం ఇటీవల మహిళా సంరక్షణ కార్యకర్తలకు శిక్షణలు ఇవ్వడం జరిగింది.వారితో పాటు ఐసిడిఎస్ సీడీపీఓ లు,సూపర్వైజర్లు,అంగన్వాడీ కార్యకర్తలు వీరందరూ క్షేత్రస్థాయిలో ముందస్తు బాల్యవివాహాలు గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీచేశామని వివరించారు.

పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర- పుంగ నూరు: రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉన్నటువంటి అర్హత గల నిరుపే దలకు ఇండ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు పిలుపు మేరకు సోమవారం ఉదయం చిత్తూరు పుంగనూరు పట్టణంలో 1వ డివిజన్ సచివాలయంలో పుంగనూరు పట్టణ సిపిఐ కార్యదర్శి కే .రామ మూర్తి నాయకత్వంలో నిరసన తెలిపి 1వ వార్డు సచివాలయం అడ్మిన్‌కి అర్జీలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పుంగనూరు పట్టణ కార్యదర్శి కె రామమూర్తి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ,కుల మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ధరలు పెరిగినందున ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని అలాగే సిమెంటు, ఇసుక ,ఇనుము ,కంకర ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని నిర్మాణం చేపట్టిన కాలనీలో సిసి రోడ్లు ,విద్యుత్తు, త్రాగునీరు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ పార్టీ శాఖ నాయకురాలు రత్నమ్మ తో పాటు ఇళ్ల స్థలాల కావలసిన మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలి

సీపీఐ గూడూరు నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆ ఇళ్ళ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని గూడూరు నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పురపాలక పరిధిలోని పది సచివాలయల్లో వార్డ్ కార్యదర్శులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని లేకుంటే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య పెద్ద తేడా ఏమీ కనిపించదని ఆయన అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము ఇటుక కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్యలు మాట్లాడుతూ అర్హులైన వారికి టిడ్కో గృహాలను కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, యాకోబు, అంకయ్య , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: సిపిఐ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: భారత కమ్యూనిస్టు పార్టీ సూళ్లూరుపేట పట్టణసమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో పేదలకు2,సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని అన్నారు ఇళ్లు నిర్మించి కొవడానికి 400000 ఇస్తామన్నారు. దానిని 5లక్షలు ఇవ్వాలని ఈరోజు దెగలపాళ్యం ,రాజీవ్ నగర్, కొళ్ళమిట్ట ,సచివాలయంలో అర్జీలు, ఇచి వత్రపాళ్యం మన్నారుపోలురు సచివాలయం సంబంధించి పురపాలక కమిషనర్ చిన్నయ్యకి వ్యక్తి గత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి, మోదుగుల రమణయ్య ,పట్టణ కార్యదర్శి ఆనందబాబు .నియోజకవర్గ కార్యదర్శి బాలయ్య, పి.లక్ష్మీ, సిపిఐ వత్రపాళ్యం కార్యదర్శి,తొండాఆశోక్ బాబు ,మిరాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నిలబెట్టుకోకపోతే

చంద్రబాబు ప్రభుత్వానికి పతనం తప్పదు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి హెచ్చరిక

విశాలాంధ్ర-తిరుపతి: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో గ్రామీణ ప్రాంత పేదలకు మూడు సెంట్లు పట్టణ ప్రాంత పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు రుణం ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తిరుపతి జిల్లాలో అనేక చోట్ల గ్రామ వార్డు సచివాలయాల వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లాలో 85 సచివాలయాలలో 1369 మంది లబ్ధి దారులు ధర్నా లో పాల్గొని తమ అర్జీలు ను సచివాలయ కార్యదర్శులకు ఇవ్వడం జరిగింది. తిరుపతి నియోజకవర్గంలో తిరుపతి రూరల్ మండల పరిధిలో ఓటేరు గ్రామపంచాయతీ గ్రామ కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ ఏ రామానాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య శాఖ కార్యదర్శి కె.పద్మనాభ రెడ్డి, పి కృష్ణ, జనార్దన్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి తిరుపతి మూడో డివిజన్ ఒకటి రెండు మూడు నాలుగు సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు వేదాంతపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య బి.నదియా శాఖ కార్యదర్శి ఆర్ బలరాం నగర కార్యవర్గ సభ్యులు కే పద్మనాభరెడ్డి నాయకులు పాల్గొన్నారు పద్మావతి పురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కే రాధాకృష్ణ ఎం రామకృష్ణ లక్ష్మీ తదితరులు పాల్గొని అర్జీలు సమర్పించడం జరిగింది. 16వ డివిజన్ రాయలచెరువు రోడ్ లోని సచివాలయం వద్ద ఎన్ డి రవి అల్లా బక్షు శెట్టిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు ఇంద్రనగర్ వార్డు సచివాలయం వద్ద కేవై రాజా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అర్జీలను సమర్పించారు గాంధీపురం సచివాలయం వద్ద ఎన్ శ్రీరాములు జయ రాజు ఢిల్లీ రావు తదితరులు పాల్గొని గ్రామ కార్యదర్శి కి అర్జీలు సమర్పించారు శ్రీకృష్ణ నగర్ ఎం ఆర్ పల్లి ప్రాంతంలో ఎన్.శివ నాగభూషణం ఆధ్వర్యంలో ఆర్ బలరాం నాగరత్నమ్మ జనార్దన్ తదితరులు పాల్గొని సచివాలయ కార్యదర్శికి అర్జీలు సమర్పించారు. అలాగే గూడూరు నియోజకవర్గంలో 19 సెంటర్లలో లబ్ధిదారులతో అర్జీలు ఇవ్వడం సూళ్లూరుపేట నియోజకవర్గంలో 10 సెంటర్లలో అర్జీలు ఇవ్వడం వెంకటగిరి నియోజకవర్గంలో ఐదు సెంటర్లలో అర్జీలు ఇవ్వడం సత్యవేడు నియోజకవర్గంలో 11 సెంటర్లలో అర్జీలు ఇవ్వడం పుత్తూరు మండలంలో రెండు సెంటర్లలో అర్జీలు ఇవ్వడం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 30 సెంటర్లలో అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ అర్జీలు అన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేకూరేలా మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తూ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రుణం మంజూరు చేయాలని అలాగే గ్రామీణ ప్రాంతంలో వీధిలైట్లు డ్రైనేజీ పారుదల శాశ్వత త్రాగునీరు సమస్య ఇప్పటికే పరిష్కారం కాకుండా గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలన్నిటిని నేటి కూటమే ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలి

- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ జాయింట్ శుభం బన్సల్

విశాలాంధ్ర-తిరుపతి: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల ద్వారా అందే ప్రతి అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లాలోని పలు శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫ్రెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అందిన అర్జీల పరిష్కారం మరియు రీ ఓపెన్ ఫిర్యాదుల పై వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, సమస్య పరిష్కార నిమిత్తం వచ్చే ప్రజల అర్జీలను ఎప్పటికప్పుడు డివిజన్, మండల అధికారులు తాసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలిపారు. అర్జీల పరిష్కార విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలు తిరిగి రీ ఓపెన్ కాకుండా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను అర్జీదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. అలాగే జిల్లాస్థాయిలో ప్రతి కార్యాలయమునకు వచ్చు అర్జీలను మండల స్థాయిలో కార్యాలయాలకు సోమవారం నాడు వచ్చే అర్జీలే కాకుండా ప్రతిరోజు వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లకు, తాసిల్దార్లను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఆర్బిఎస్కె స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-చిత్తూరు : నగర పాలక పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్బీఎస్కే స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ఆర్.బి.ఎస్.కే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు.. నగరపాలక పరిధిలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని 0-18 సంవత్సరాల విద్యార్థులను పరీక్షించాలన్నారు. ప్రతి విద్యార్థికి సంబంధించి డిఫెక్ట్ అట్ బర్త్, డీసీజస్, డెఫిషియన్సీ, డెవలప్మెంట్ డిలేస్ అంశాలపై నిర్దేశించిన పరీక్షలతో స్క్రీనింగ్ చేయాలన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే పూర్తి వివరాలతో డీఈఐసీ కి పంపాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై నగరపాలక ఆరోగ్యాధికారి లోకేష్ అవగాహన కల్పించారు. సమావేశంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, సీడీపీవో సునంద పాల్గొన్నారు.

అర్జీదారులు సంతృప్తి పడేలా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తిరుపతి: ఫిర్యాదుదారులు సంతృప్తి పడేలా సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 29 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అదనపు కమిషనర్కి వినతి పత్రాలు సమర్పించారు. అందులో ముఖ్యంగా వీధుల్లో చెత్త తొలగించాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, టిడ్కో ఇండ్లు ఇప్పించాలని, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అదనపు కమిషనర్ వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు నెల నెలా శ్రీవారి దర్శనం

హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: స్థానికులకు శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం పునరుద్ధరిస్తూ టిటిడి పాలకమండలి తీర్మానం చేయడం పట్ల ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. స్థానికులకు నెలలో మొదటి మంగళవారం దర్శనం కల్పిస్తామని ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీని టిటిడి పాలక మండలి తొలి సంవేశంలోనే నెరవేర్చడం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిటిడి చైర్మన్, సభ్యులు మరియు అధికారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం శ్రీవారి దర్శన టికెట్స్ ను అమ్ముకోవడానికి స్థానికుల దర్శన భాగ్యాన్ని రద్దు చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికులకు నెల నెలా శ్రీవారి దర్శన భాగ్యాన్ని పునరుద్ధరించాలని సిఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు తిరుపతి ఎమ్మెల్యేగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. టిటిడి పాలకమండలి తొలి సమావేశంలోనే ఆ వినతి అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల తిరుపతి ప్రజల తరుపున వీరందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కాగా 2019లో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గరుడ వారధికి అలిపిరి వద్ద భూమి పూజ నిర్వహించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అయితే గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఫ్లై ఓవర్ పేరు మార్చిందని ఆయన విమర్శించారు. టిటిడి పాలకమండలి తొలి సమావేశంలోనే ఫ్లై ఓవర్ పేరును తిరిగి గరుడ వారధిగా మార్చడం సంతోషంగా ఉందన్నారు. తిరుమల పవిత్రత ను పునః ప్రతిష్ఠించడమే లక్ష్యంగా టిటిడి పాలక మండలి అనేక నిర్ణయాలు తొలి సమావేశంలోనే తీసుకోవడం శుభపరిణామం అని ఆయన అన్నారు.

ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా నూతన కౌన్సిల్ ఎన్నిక

తిరుపతి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా

వి.ఉదయ్ కుమార్, సి.ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక తిరుపతిలోని ఎస్వి యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ అనంతరం ఎస్వి యూనివర్సిటీ నందు జిల్లా ప్రతినిధుల సమావేశం చందు అధ్యక్షత నిర్వహించారు. ఈ ప్రతినిధుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి హాజరై తిరుపతి జిల్లా లో వున్న విద్యార్థుల సమస్యల కోసం నూతనంగా ఎన్నిక అవుతున్న కౌన్సిల్ పోరాటానికి సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా నూతన సమితిని 41 మందితో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. నూతన కార్యవర్గం తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా వి.ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా చంద్ర నాయక్, మోహన్, వెన్నెల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సి.ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా హరికృష్ణ, చందు, ఆనంద్, సూర్య, కోశాధికారిగా సతీష్ ను ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. టీటీడీ విద్య సంస్థల్లో విద్యార్థులకు కుల, మత భేదాలు చూడకుండా ప్రతి ఒక్కరికి హాస్టల్ సీట్లను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య వ్యతిరేక విధానాలపైన ఉద్యమిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం వల్ల రాష్ట్రంలో చాలా విద్యా సంస్థలు మూతపడ్డాయని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రవేటీకరించే జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న హాస్టల్ భవనాలను గుర్తించి... వెంటనే కొత్త భవనాలు నిర్మించాలన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి తిరుపతి జిల్లా కౌన్సిల్ ప్రభుత్వ విద్య పరిరక్షణకై పోరాడాలని, విద్యా ప్రవేటీకరణ, కార్పొరేట్ కరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్కు సూచించారు.